క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న సమితి సభ్యులు

సత్తుపల్లిటౌన్: ఇటీవల ఏన్కూరు మండలం టీఎల్ పేటకు చెందిన బాలుడు సగ్గుర్తి ఉదయ్ డాబాపై నుంచి పడి చికిత్స పొందుతున్న క్రమంలో యువసేవా సమితి సభ్యులు ద్వారా రూ.86,651లను దాతల సహకారంతో సేకరించారు. బాలుడి చికిత్స పొందుతూ మృతి చెందటంతో సేకరించిన నగదును సోమవారం సత్తుపల్లిలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా ఉదయ్ కుటుంబానికి అందించారు. ఎన్‌సీసీ జాతీయ పొలిటికల్ కన్వీనర్ అలవాల కరుణాకర్, పీఎల్ ప్రసాద్, జె.రాజు, ప్రిన్స్, వెంకి, శ్యామ్, అశోక్, అమర్ పాల్గొన్నారు.

రేషన్‌షాపుల్లో తనిఖీ

వేంసూరు: వేంసూరు, మర్లపాడు కురుమగూడెం రేషన్ షాపులను ఆర్‌ఐ చిరంజీవి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం తనిఖీ చేశారు. రేషన్ షాపుల్లో నిల్వ ఉన్న స్టాకును, రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బియ్యం సరఫరా చేయాలని సూచించారు. ప్రజలకు వివరాలు తెలిసే విధంగా స్టాకు బోర్డుపై వివరాలను నమోదు చేయాలన్నారు.

పరామర్శ

తల్లాడ: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, తల్లాడ సొసైటీ మాజీ అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణమూర్తిని నాయకులు మట్టా దయానంద్ సోమవారం పరామర్శించారు. నాయకులు రాయల రాము, దిరిశాల నరసింహారావు, కేవీ, అనుమోలు బుద్ధి సాగర్, కొమ్మినేని ప్రభాకర్‌రావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనువాసరావు, లక్ష్మీనారాయణ, పునాటి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గణేశల రవి, అన్నెం కోటిరెడ్డి, వీరభద్రరావు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

ముదిగొండ: మండలపరిధిలోని ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ కమిటీని నియమిస్తూ సోమవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కమిటీ సభ్యులుగా తాళ్లూరి జీవన్‌బాబు, కాకి వీరభద్రం, చెన్ను అమ్మయ్య, వనం వెంకటేశ్వరరావు, గుండపనేని శ్రీనివాసరావు, మమత, తాళ్ల ఉపేందర్‌లు కమిటీ సభ్యులుగా నియమించినట్టు ఎండోమెంట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

వేంసూరు: వేంసూరు మండలంలోని కార్యదర్శులుగా పని చేసిన ఏడుగురు కార్యదర్శులు బదిలీ బదిలీపై వివిధ మండలాలకు వెళ్లినట్లు ఎంపీఓ రంజిత్ కుమార్ తెలిపారు.
బోనకల్: మండలంలోని 11 పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయినట్టు మండల అధికారులు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

మధిర: మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేస్తూ బైక్‌ను ఢీ కొట్టడంతో వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం మధిర ట్యాంక్ బండ్‌పై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నిదానపురం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి పట్టణంలోని ఒక బేకరీలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆత్కూరుకు చెందిన నల్లపు కవిరాజు మద్యం మత్తులో అంబారుపేట వైపు వెళ్తూ బైక్‌ని ఢీకొట్టి ఆపకుండా వెళుతుండడంతో గ్రామస్తులు కారును ఆపి డ్రైవర్‌ను పట్టుకున్నారు. క్షతగాత్రుడిని ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి ఆస్పత్రికి తరలించారు.

చెట్టును ఢీకొన్న కారు

వేంసూరు: సత్తుపల్లి వైపు నుంచి మర్లపాడు వైపు వెళ్తున్న ఓ కారు మండల పరిధిలోని మర్లపాడు గ్రామం పెట్రోల్‌బంక్ వద్ద సోమవారం రోడ్డు దాటుతున్న వ్యక్తిని తప్పించబోయి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ జరగలేదు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి అక్రమంగా గృహ నిర్మాణాలు చేపట్టిన అంశంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావుకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మెయిన్‌రోడ్డు వద్ద జీ ప్లస్ 2కు అనుమతి ఉండగా ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మించారని, గట్టుబజార్ తోటలో భవన నిర్మాణానికి అనుమతి తీసుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసు, బత్తుల కోటయ్య, కాలసాని నాగేశ్వరరావు, చిన్న వెంకటేశ్వరరావు, బత్తుల నారాయణ పాల్గొన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ మాట్లాడుతూ నిర్మాణాలపై విచారణ చేపట్టి అనుమతి లేనట్లు తేలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్‌వాడీల్లో చిన్నారుల వికాసం

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు సంపూర్ణ వికాసం పొందుతారని ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బంది అన్నారు. సోమవారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



మధిర: సిరిపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు



కొణిజర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



తల్లాడ: ఎన్టీఆర్ నగర్‌లో ..



ఏన్కూరులో..



బోనకల్: ముష్టికుంట్లలో..



కల్లూరులో...



వేంసూరు: శిక్షణలో మాట్లాడుతున్న సీడీపీఓ రత్తమ్మ



కారేపల్లి: సీతారాంపురంలో..

సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పనులు సాగుతున్న తీరు, సాగునీటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, కాల్నేని వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రభాకర్, పెద్దిరెడ్డి పురుషోత్తం, నాయకులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ

ఆరోగ్యకేంద్రానికి మందులు..



మందులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఏన్కూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి శెట్టిపల్లి నారయణ, బసవమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో రూ 50 వేల విలువగల మందులను సోమవారం వితరణ చేసారు. ఆసుపత్రిలో వ్యాధులకు సంబంధించిన మందులు, ఇంజక్షన్లు అందుబాటు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి స్పందించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు ఆస్పత్రికి అవసరమైన మందులను అందజేశారు. వైద్యాధికారి మౌనిక, సిహెచ్‌ఓ శివరాజు,ట్రస్ట్ సభ్యులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి ఫ్రిజ్...



ఫ్రిజ్‌ను అందజేస్తున్న దాతలు

మధిరరూరల్: మండలంలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వేమిరెడ్డి వెంకటరెడ్డి, శివదేవి దంపతులు రూ.25 వేలు విలువచేసే ఫ్రిజ్‌ను వితరణగా అందజేశారు. దాతలకు సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు..

పెనుబల్లి : సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని నాయకులగూడెం, లంకాసాగర్, సూరయ్యబంజర్, కోండ్రుపాడు, పాత కారాయిగూడెం గ్రామాల్లోని ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ బాధ్యులు అబ్దుల్ సలాం, శ్రీధరాల సుబ్బారావు, జయరాం, బాబురావు తదితరులు పాల్గొన్నార

సిమెంట్ బల్లలు..



దాతలు అందజేసిన బల్లలు

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు సంస్థను నిర్వహిస్తున్న సామాజిక సేవకులు లంకా కొండయ్య విజ్ఞప్తి మేరకు దాత కుందా కోటేశ్వరరావు సిమెంట్ బల్లలను వితరణ చేశారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.వెంకటేష్ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు స్వయంగా నర్సరీలో మొక్కలు కొనుగోలు చేశారు. వీటిని పట్టణ సీఐ టి.కిరణ్ చేతుల మీదుగా పాఠశాలకు అందించి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

వైరా: ఇటీవల వైరా బస్టాండ్ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో పడిపోగా పోలీసులు, ఆర్టీసీ అధికారులు 108 వాహనంలో వ్యక్తిని ఖమ్మం తరలిస్తుండగా అతను మార్గమధ్యలో మృతిచెందాడు. ఈ అనాథ శవాన్ని ఖమ్మంలోని ప్రభుత్వాస్పత్రి మార్చురీలో ఉంచగా అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.

‘బేతుపల్లి’ నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లిరూరల్: మండలం బేతుపల్లి పెద్దచెరువు అడుగునీటి మట్టం 16 అడుగులకు చేరుకోవటంతో ఎన్టీఆర్ కెనాల్‌తో వేంసూరు మండలంలోని చెరువులకు సాగునీటిని సోమవారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి వల్లే వేంసూరు మండలం సస్యశ్యామలం అయిందన్నారు. ఐడీ డీఈఈ వెంకటేశ్వరరావు, చల్లగుళ్ల నర్సింహారావు, కొప్పుల నరేందర్‌రెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, దొడ్డా శ్రీనివాసరావు, దోమ ఆనంద్, ఎండి కమల్‌పాషా, నాయకులు పాల్గొన్నారు.

ఏపీ బ్యాంకుల్లోని రుణాలనూ మాఫీ చేయాలి

ఎర్రుపాలెం: ఏపీ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం గోసవీడు గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంకుల్లో మండలంలోని ఇనగాలి, రామన్నపాలెం, భీమవరం, ములుగుమాడు తదితర గ్రామాల రైతులు రుణాలు తీసుకున్నారని, ఆ రుణాలనూ తెలంగాణా ప్రభుత్వం మాఫీ చేయాలని కోరుతూ సోమవారం మండల వ్యవసాయాధికారి కె విజయభాస్కరెడ్డికి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి ఈవిషయం తెలియజేస్తామని ఏవో తెలిపారు. శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్టారావు, బాలాజీరెడ్డి

వసతులు కల్పించాలని ధర్నా

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామంలో నిర్వహిస్తున్న ముసలిమడుగు, వైరా ఎంజేపీ గురుకులం విద్యార్థినులకు వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గురుకుల పాఠశాల ఎదురుగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోటా ప్రేమ్ కుమార్, పానుగంటి హేమంత్, మహేష్, ఉమేష్, వరణ్ తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లు మానుకోవాలి

ముదిగొండ: విద్యార్థులు చెడు అలవాట్లు మానుకోవాలని ఎస్సై గజ్జెల నాగరాజు అన్నారు. ముదిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మదకద్రవ్యాల అలవాట్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనీస వేతనచట్టం అమలుచేయాలి

కల్లూరు: తహసీల్దార్ కార్యాలయాల్లో స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరుతూ సోమవారం కల్లూరు ఆర్‌డీఓ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు ఆర్‌డీఓ రాజేంద్రకు వినతిపత్రం అందచేశారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, నాయకులు దయాకర్‌రావు, స్వీపర్లు సుగుణ, వెంకటకృష్ణ, మధార్‌బీ, అరుణ, లక్ష్మి, నాగమణి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

దొడ్డా వరప్రసాద్‌కు సన్మానం



వైరా: సన్మానిస్తున్న ఎస్టీయూ బాధ్యులు

వైరా: వైరాలోని వివిధ పాఠశాలల్లో 28ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైరా వాసి, దొడ్డా వరప్రసాదరావు ఇటీవల పదోన్నతి పొందారు. ఆయన విధులు నిర్వర్తిస్తూనే ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ తదితర అంశాల్లో సేవలు అందిస్తుండడం, సేవా కార్యక్రమాలు చేపడుతుండడంపై సోమవారం ఎస్టీయూ రాష్ట కమిటీ ఆధ్వర్యాన సన్మానించారు. రాష్ట అధ్యక్ష, కార్యదర్శులు పర్వతరెడ్డి, సదానందంగౌడ్, జిల్లా అధ్యక్షుడు కరామత్ అలీతో పాటు సాయి శ్రీనివాస్, సుబ్బరాజు, సదయ్య తదితరులు వరప్రసాదరావును సన్మానించి మాట్లాడారు.

మధిర: మండలంలోని మాటూరు హైస్కూల్‌లో పనిచేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఈఓ వై.ప్రభాకర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కోలా వెంకట్రావమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను పాఠశాలలో సత్కరించారు. హెచ్‌ఎం శ్యాంబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేంసూరు: మండల పరిధిలోని కురంగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో పదోన్నతి, బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం ఎస్.ఫకీరు, కాంప్లెక్స్ హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, సిబ్బంది జి.వెంకటేశ్వరరావు, మారేశ్వరరావు, హైమావతి, అరుణకుమారి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 59 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సోమవారం అందజేశారు. వైరాలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చికిత్స చేయించుకోలేని పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా, మండలాధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు కట్ల రంగారావు, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, ఇనగాలి, తక్కెళ్లపాడు, మామునూరు, ములుగుమాడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ. 2.01 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అందజేశారు. బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, అనుమోలు కృష్ణారావు, వెంకటరెడ్డి ఉన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం..

● బెంబేలెత్తుతున్న ప్రజలు ● పట్టివేత షురూ..



కుక్కలను పడుతున్న సిబ్బంది

సత్తుపల్లిటౌన్: వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తూ దాడి చేస్తుండటంతో వీధుల్లోకి రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి నెలకొంటోంది. కుక్కకాటు బాధితులతో సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రిలో ప్రతీరోజు పది నుంచి పదిహేను మంది వరకు చికిత్స పొందుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు హడలెత్తిపోతున్నారు. సత్తుపల్లి మున్సిపాల్టీలో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశాలల్లో వీటిని అరికట్టే చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేసి తీర్మానాలు చేశారు.

పట్టివేత షురూ..

కుక్కల బెడదను అరికట్టేందుకు సత్తుపల్లి మున్సిపాల్టీలో చర్యలు చేపట్టారు. సోమవారం ప్రత్యేక సిబ్బందితో వీధి కుక్కలను వలతో పట్టించారు. వీటిని పట్టణానికి దూరంగా అటవీ ప్రాంతాలలో వదిలివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు తెలిపారు. అన్ని వార్డుల్లోనూ వీధి కుక్కలను పట్టించాలని అప్పటి వరకు చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీల్లో సమస్యలు పరిష్కరించాలి

మధిర: అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పిన్నింటి రమ్య కోరారు. రాష్ట కమిటీ పిలుపు మేరకు సోమవారం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, బేతు శ్రీనివాస్ రావు, పద్మ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: అంగ్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కు అంగన్‌వాడీ టీచర్లు సోమవారం వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ టీచర్లు ఉదయశ్రీ, శ్రీవాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వెండి కిరీటాలు బహూకరణ



వెండి కిరీటాలు అందజేస్తున్న దాతలు

పెనుబల్లి: మండల పరిధిలోని ముత్తగూడెం శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలోని ఉత్సవ మూర్తులకు గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పద్మావతి కుటుంబ సభ్యులు రూ. 1.20 లక్షలు విలువగల వెండి కిరీటాలను సోమవారం బహూకరించారు. కమిటీ సభ్యులు ఉన్నారు.

విచారణ చేపట్టాలి

చింతకాని: భూ సమస్యలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, తక్షణమే పరిష్కరించాలని మండల పరిధిలోని నేరడ గ్రామ రైతులు తహసీల్‌లో సోమవారం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. పాసుపుస్తకాలు ఉన్న తమ వ్యవసాయ భూములను గ్రామానికి చెందిన కొంతమంది నకిలీ డాక్యుమెంట్లతో పాసుపుసకాలు పొంది భూ వివాదాలకు పాల్పడుతున్నారన్నారు. ఆలస్యం శంకర్‌రావు, ముత్తయ్య, చందర్‌రావు, కోటయ్య, చిన్నభూషి, అంతోని, వెంకటి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

సత్తుపల్లిటౌన్: స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అకాడమిక్ కో–ఆర్డినేటర్ రాంబాబు, ఐక్యూ ఏసి కో–ఆర్డినేటర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతల్లో నీరు తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

ఎర్రుపాలెం: మండలంలోని సత్యనారాయణపురం, గట్లగౌరారం గ్రామాలకు చెందిన పలువురు బీటీ రోడ్డు గోతుల్లో భారీగా నిలిచిన వర్షపు నీటిని సోమవారం తొలగించారు. అదే రీతిలో కొంతమేరకు రోడ్డు వెంబడి దట్టంగా ఉన్న కంపను తొలగించారు. ఈ మేరకు సోమవారం ‘సాక్షి’లో ప్రచురితమైన ‘రోడ్డంతా గోతులమయం’ కథనానికి గ్రామస్తులు స్పందించి వారికి చేతనైనా మేరకు శ్రమదానం పనులు నిర్వహించారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు.

పేదలకు భూమి అప్పగించాలి

కారేపల్లి: సింగరేణి మండలం కమలాపురం రెవెన్యూ పరిధిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమి ఆక్రమణలకు గురైందని, సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. పేదలకు అసైన్డ్ పట్టాలిచ్చిన అధికారులు హద్దులు చూపకపోవటంతో దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది ఆక్రమించారని, అధికారులు సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, బాణోతు బన్సిలాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, గుగులోతు మంగ్యానాయక్, నాయకులు వై ప్రకాశ్, గుగులోతు తేజ్యానాయక్ , ధరావత్ సక్రునాయక్, బాధితులు సఫావత్ రమేష్, నందరాం, భూక్యా భగవాన్, గుగులోతు శ్రీను పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామయ్య

చింతకాని: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రామయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఎంఈఓ మోదుగు శ్యాంసన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, బీవీ శర్మ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మొహర్రం సందడి



వేంసూరు: పీరీల ఊరేగింపు



కారేపల్లి: గుంపెళ్లగూడెంలో.

వేంసూరు: మండంలోని గ్రామాల్లో మొహర్రం సోమవారం నెలకొంది. ఈ సందర్భంగా పీర్ల చావిడి దగ్గర అలాయిగుంత వద్ద కేరింతలు కొడుతూ సందడి చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీర్లను ఊరేగించారు.

కారేపల్లి: మొహర్రం వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పీర్ల వేడుకలను గ్రామ గ్రామాన అంగరంగ వైభవంగా నిర్వహిస్తు భక్తి పారవశ్యాలను చాటుకుంటున్నారు.